'రోకో' ఈసారైనా!

రోహిత్, కోహ్లీకి ఐసీసీ కప్పు కల నెరవేరేనా?

నమస్తే తెలంగాణ క్రీడా విభాగం

దశాబ్దకాలంగా భారత క్రికెట్ జట్టు బ్యాటింగ్ భారాన్ని మోస్తున్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ (రోకో)కి 'ఐసీసీ కప్పు' కలను నిజం చేసుకునేందుకు మరో అవకాశమొచ్చింది. 2007లో భారత్ తొలి టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో హిట్‌మ్యాన్ ఉండగా.. 2011లో వన్డే వరల్డ్‌కప్ నెగ్గిన టీమ్‌లో కోహ్లీ ఉన్నాడు. విడివిడిగా ఈ ఇద్దరికీ ఇవే ఆఖరి ఐసీసీ ట్రోఫీలు. 2013లో భారత్ గెలిచిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో 'రోకో' ఉన్నప్పటికీ అప్పటికింకా వీళ్లు 'ధోనీ నీడ'లోనే ఉన్నారు. ఆ తర్వాత మహేంద్రుడి నుంచి సారథ్య పగ్గాలు అందుకున్న కోహ్లీ గానీ.. విరాట్ వారసుడిగా వచ్చిన రోహిత్ గానీ ఐసీసీ ట్రోఫీ కలను నిజం చేయలేకపోయారు. 2012, 2014, 2016, 2021, 2022 పొట్టి ప్రపంచ కప్‌లలో పలుమార్లు ట్రోఫీకి చేరువగా వచ్చినా వీరికి నిరాశే ఎదురైంది. గతేడాది స్వదేశంలో ముగిసిన వన్డే ప్రపంచకప్‌లో 'మెన్ ఇన్ బ్లూ' ప్రదర్శన చూశాక రోహిత్-కోహ్లీ కలిసి ఐసీసీ ట్రోఫీని ముద్దాడతారని భావించినా తుదిపోరులో టీమ్‌ఇండియా బోల్తా కొట్టడంతో కోట్లాది అభిమానుల గుండె బద్దలవడంతో పాటు ఈ ఇద్దరి కల కూడా చెదిరింది.

ఎంపికే ఆశ్చర్యం..

జాతీయ జట్టులోకి కట్టిపడేసింది. కుర్రాళ్లు వేగంగా ఆది నుంచే తనదైన దూసుకొస్తుండ జోరు కనబరిచిన టంతో స్వియాటెక్‌కు జపాన్ స్టార్ పాటు ఒసాకా దీటైన పోటీనిచ్చింది. తొలి సెట్‌ను టైబ్రేక్‌లో దక్కించుకున్న స్వియాటెక్‌కు రెండో సెట్‌లో ఒసాకా అనూహ్యంగా షాక్‌ఇచ్చింది. ఏకంగా

వయసు, ఫామ్‌లేమి సమస్యల నేపథ్యంలో వచ్చే టీ20 వరల్డ్ కప్ నాటికీ ఈ ఇద్దరూ ఆడేది అనుమానమే. రోహిత్‌కు ప్రస్తుతం 38 ఏండ్లు కాగా 2026 పొట్టి ప్రపంచకప్ నాటికి అతడికి 40 నిండుతాయి. 36 ఏండ్ల కోహ్లీ 38కి వస్తాడు. అప్పటికీ రోహిత్-కోహ్లీ జట్టులో ఉంటారనుకోవడం అత్యాశే. రోహిత్ వయసు, ఫిట్‌నెస్ సమస్యలతో ఇప్పుడో అప్పుడో రిటైర్మెంట్ ప్రకటించేటట్టు ఉండగా టీ20లో కోహ్లీ 'స్ట్రైక్ రేట్' చర్చ విమర్శకులకు నిత్య నూతనమే. వాస్తవానికి ఈసారి పొట్టి జట్టులో ఈ ఇద్దరూ చోటు దక్కించుకోవడంపై విమర్శలు వచ్చినా సెలక్టర్లు మాత్రం ఈ బ్యాటింగ్ యోధులకు 'ఆఖరి అవకాశం' ఇచ్చారు. 2022 నవంబర్‌లో టీ20 వరల్డ్ కప్ సెమీస్‌లో ఇంగ్లండ్ చేతిలో ఓడాక మళ్లీ ఈ ఏడాది జనవరిలో అఫ్గాని స్థాన్ సిరీస్ దాకా ఈ ఇద్దరూ భారత్ తరపున ఒక్క టీ20 కూడా ఆడలేదు.

ఆఖరి అవకాశం..

'స్ట్రైక్ రేట్' తలనొప్పులు ఉన్నా కొద్దిరోజుల క్రితమే ముగిసిన ఐపీఎల్-17లో కోహ్లీ 15 మ్యాచ్‌లలో 741 పరుగులు చేయడంతో అతడు 'టచ్'లోనే ఉన్నాడు. కానీ రోహిత్ (14 మ్యాచ్‌లలో 417) నాలుగైదు మ్యాచ్‌లలో తప్ప దారుణంగా విఫలమయ్యాడు. కానీ ఐసీసీ టోర్నీలలో మంచి రికార్డు కలిగిన రోహిత్.. లీగ్ మ్యాచ్‌ల వరకూ కుదురుకోవాలని అభిమానులు భావిస్తున్నారు. ఇక పొట్టి ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక పరుగులు (1141) చేసిన కోహ్లీ పైనా భారీ అంచనాలే ఉన్నాయి. అయితే స్పిన్నర్ల ప్రభావం

ఉండనున్న యూఎస్ఎ, వెస్టిండీస్ 'స్లో పిచ్'లపై 'లెఫ్టార్మ్ స్పిన్నర్ల'ను కోహ్లీ ఏ మేరకు ఎదుర్కొంటాడన్నది ఆసక్తికరం. సుమారు 15 ఏండ్లుగా భారత జట్టుకు సేవ లందిస్తున్న ఈ ఇద్దరి 'ఆఖరి కల' కోసం జట్టు కూడా సమిష్టిగా తోడ్పాటునందిస్తే 'రోకో' కలిసి మరోసారి ఐసీసీ విజేతగా నిలవడం పెద్ద కష్టమేమీ కాదు.

క్వార్టర్స్‌కు అంకుశిత, నిషాంత్

బ్యాంకాక్: బాక్సింగ్ వరల్డ్ క్వాలిఫయర్స్‌లో భారత బాక్సర్లు జోరు కొనసాగిస్తున్నారు. బ్యాంకాక్ వేదికగా బుధవారం జరిగిన మహిళల 60 కిలోల ప్రిక్వార్టర్స్‌లో అంకుశిత బొరో 4-1తో కజకిస్థాన్ బాక్సర్ రిమ్మా వొలొస్సెంకొను చిత్తు చేసి క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. పురుషుల 71 కిలోల విభాగంలో నిషాంత్ దేవ్ 5-0తో థాయ్‌లాండ్ ప్లేయర్ పీర్‌పట్ యూసుంగ్‌న్యూన్‌ను ఓడించి క్వార్టర్స్‌కు అర్హత సాధించాడు. అరుంధతి చౌదరి (66 కిలోలు) 5-0తో స్టెఫనీ పీనీరో (పోర్టో రికొ)ను ఓడించి ప్రిక్వార్టర్స్‌కు చేరింది. పురుషుల 92 కిలోల కేటగిరీలో నరేందర్ బెర్వాల్‌ను ఈక్వెడార్ బాక్సర్ గెర్లాన్ గిల్మర్ ఓడించాడు.

స్వియాటెక్ సూపర్

ఒసాకాపై అద్భుత విజయం • జొకోవిచ్, అల్కరజ్ ముందంజ

పారిస్: ప్రతిష్ఠాత్మక ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో మరో పెను సంచలనం తృటిలో మిస్సయింది. బుధవారం ఆఖరి వరకు హోరాహోరీగా సాగిన పోరులో డిఫెండింగ్ చాంపియన్ ఇగా స్వియాటెక్ అద్భుత విజయంతో బయటపడింది. నువ్వానేనా అన్నట్లు సాగిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో స్వియాటెక్ 7-6(7-1), 1-6, 7-5తో అన్‌సీడెడ్ నవోమి ఒసాకాపై గెలిచి ముందంజ వేసింది. దాదాపు మూడు గంటల పాటు జరిగిన మ్యాచ్ అభిమానులను 6-1తో సెట్‌ను కైవసం చేసుకుని పోటీలోకి వచ్చింది. 4-0తో ఆధిక్యం కనబరిచి సెట్‌ను సొంతం చేసుకునేలా కనిపించగా..స్వియాటెక్ పడిలేచిన కెరటంలా పుంజుకుంది. గేమ్ గేమ్‌కు పాయింట్లు ఖాతాలో వేసుకుంటూ చివరికి ఒసాకా గెలుస్తుందనుకున్న మ్యాచ్‌ను తన ఖాతాలో వేసుకుంది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో జొకోవిచ్ 6-4, 7-6(7/3), 6-4తో హెర్బర్ట్‌పై అలవోకగా గెలిచాడు. అల్కరజ్ 6-3, 6-4, 2-6, 6-2తో డీ జాంగ్‌పై చెమటోడ్చి నెగ్గాడు.

ఫీల్డింగ్‌కు చీఫ్ సెలక్టర్, హెడ్‌కోచ్

• నమీబియాపై మ్యాచ్‌లో ఆసీస్‌కు ఆటగాళ్ల కొరత

పోర్ట్ ఆఫ్ స్పెయిన్: టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా జరుగుతున్న వామప్ మ్యాచ్‌లలో ఆస్ట్రేలియాకు తుది జట్టులో 11 మంది ఆటగాళ్లు లేకపోవడంతో ఆ జట్టు హెడ్‌కోచ్ ఆండ్రూ మెక్ డొనాల్డ్, చీఫ్ సెలక్టర్ జార్జ్ బెయిలీ, ఫీల్డింగ్ కోచ్ ఆండ్రూ బొరొవెక్ ఫీల్డింగ్ చేయాల్సి వచ్చింది. కమిన్స్, స్టార్క్, హెడ్, మ్యాక్స్‌వెల్, స్టోయినిస్ వంటి ప్లేయర్లు ఇంకా జట్టుతో చేరకపోవడంతో బుధవారం నమీబియాతో ఆడిన వామప్ మ్యాచ్‌లో ఆసీస్ 9 మందితోనే బరిలోకి దిగింది. కెప్టెన్ మార్ష్, హాజిల్‌వుడ్ మైదానాన్ని వీడినప్పుడు 46 ఏండ్ల బొరొవెక్, 49 ఏండ్ల బ్యాటింగ్ కోచ్ బ్రాడ్ హాడ్జ్ సైతం ఫీల్డింగ్‌కు వచ్చారు. కంగారూలు ఈ మ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించారు.

రాయుడు భార్య, పిల్లలకు బెదిరింపులు

కోహ్లీపై విమర్శలకు ఆర్‌సీబీ ఫ్యాన్స్ బరితెగింపు

హైదరాబాద్: రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) ఫ్యాన్స్ హద్దులు మీరుతున్నారు. ఆర్‌సీబీ స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీని విమర్శించినందుకు హైదరాబాదీ అంబటి రాయుడు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటూ బెదిరింపులకు దిగుతున్న వైనం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని రాయుడు స్నేహితుడు సామ్‌పాల్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందిస్తూ ఆరెంజ్ క్యాప్ గెలిచినంత మాత్రానా ఐపీఎల్ ట్రోఫీ దక్కించుకున్నట్లు కాదని రాయుడు చేసిన విమర్శలు జీర్ణించుకోలేని ఆర్‌సీబీ ఫ్యాన్స్..అతని భార్యతో పాటు ఇద్దరు చిన్న పిల్లలపై లైంగిక దాడితో పాటు చంపేస్తామంటూ బెదిరింపులకు దిగినట్లు పేర్కొన్నాడు. 'కొంత మంది ఆర్‌సీబీ ఫ్యాన్స్..రెచ్చిపోయి రాయుడు కుటుంబంపై దాడికి ప్రయత్నిస్తున్నారు. రాయుడు భార్య, కూతుళ్లను లక్ష్యంగా చేసుకుంటూ చంపేస్తామంటున్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నారు. ఈ విషయంలో పోలీసులు, న్యాయవ్యవస్థ కలుగజేసుకుని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి' అని రాసుకొచ్చాడు.

సింధు, ప్రణయ్ ముందంజ

తొలి రౌండ్‌లోనే లక్ష్యసేన్, శ్రీకాంత్ ఇంటిముఖం

బ్యాంకాక్: సింగపూర్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత షట్లర్లు పీవీ సింధు, హెచ్ఎస్ ప్రణయ్ రెండో రౌండ్‌లోకి ప్రవేశించారు. బ్యాంకాక్ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో బుధవారం మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో సింధు 21-12, 22-20తో ప్రపంచ 21వ ర్యాంకర్ లినె హోజ్‌మర్క్ (డెన్మార్క్)ను ఓడించింది. పురుషుల సింగిల్స్‌లో ప్రణయ్ 21-9, 18-21, 21-9 తో జులిన్ కర్గ్గీ (బెల్జియం)పై పోరాడి గెలిచాడు. కానీ పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్ 13-21, 21-16, 13-21తో విక్టర్ అక్సెల్సెన్ చేతిలో ఖంగుతినగా, కిడాంబి శ్రీకాంత్ 14-21, 3-11తో కొడాయ్ నరకొర (జపాన్) చేతిలో చిత్తుగా ఓడి నిరాశపరిచాడు. మహిళల డబుల్స్‌లో గాయత్రి గోపీచంద్-త్రిసాజాలీ ద్వయం ముందంజ వేయగా, పొన్నప్ప-క్రాస్టో ఓటమి ఓటమి పాలయ్యింది. పురుషుల డబుల్స్‌లో కృష్ణప్రసాద్-ప్రతీక్‌కూ నిరాశే ఎదురైంది.

31 నుంచి హెచ్‌సీఏ శిక్షణ శిబిరాలు

క్యురేటర్స్, అంపైర్స్, స్కోరర్స్‌కు వర్క్‌షాప్స్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: క్యురేటర్స్, అంపైర్లు, స్కోరర్లకు శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ప్రధాన కార్యదర్శి దేవరాజ్ పేర్కొన్నారు. క్యురేటర్స్‌కు ఈ నెల 31 నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు, వచ్చే నెల 3 నుంచి 4 వరకు స్కోరర్లకు వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. అంపైర్లకు జూన్ 1వ తేదీన ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించనుండగా, ఇందులో హెచ్‌సీఏ రిజిష్టర్ అంపైర్లు, స్కోరర్లు, వీడియో అనలిస్టులు కూడా పాల్గొనవచ్చని తెలిపారు.

భారత్-పాక్ మ్యాచ్‌కు ఉగ్రముప్పు!

న్యూయార్క్: మరో మూడు రోజుల్లో వెస్టిండీస్/అమెరికా వేదికలుగా మొదలుకాబోయే టీ20 వరల్డ్‌కప్‌లో 'హై ఓల్టేజ్ మ్యాచ్'గా భావిస్తున్న భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉగ్ర ముప్పు పొంచి ఉన్నట్టు తెలుస్తోంది. మూడువారాల క్రితమే ట్రినిడాడ్ అండ్ టొబాగో (వెస్టిండీస్‌లో ఓ దీవి) ప్రధాని సైతం ఈ విషయంలో ఆందోళన వ్యక్తం చేయగా తాజాగా ముష్కర ముఠాలు దాయాదుల పోరుకు ముప్పు తలపెట్టనున్నట్టు వార్తలు వస్తున్నాయి. 'ఐసిస్' అండతో రెచ్చిపోతున్న ఓ ఉగ్ర ముఠా ఆన్‌లైన్ వేదికగా 'మీరు మ్యాచ్‌ల కోసం వేచి చూస్తున్నారు. మేము మీకోసమే ఎదురుచూస్తున్నాం' అని ఓ వ్యక్తి ఆయుధాలు ధరించి ఉన్న ఫొటోను షేర్ చేసింది. అదే ఫొటోలో 'నసాపు స్టేడియం.. 09/06/2024' అని కూడా ఉండటం ఆందోళనకు దారితీసింది. జూన్ 9న ఇదే స్టేడియంలో రోహిత్ సేన..పాక్‌తో తలపడనుంది.

చెస్ ప్రపంచ టోర్నీకి భారత్ బిడ్

ఢిల్లీ: ఇటీవలే క్యాండిడేట్స్ చెస్ టోర్నీలో విజేతగా నిలిచిన యువ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ వరల్డ్ చెస్ చాంపియన్‌షిప్ మ్యాచ్‌ను స్వదేశంలో నిర్వహించేందుకు ఆలిండియా చెస్ సమాఖ్య (ఏఐసీఎఫ్) ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ ఏడాది నవంబర్-డిసెంబర్ మధ్య వరల్డ్ చాంపియన్‌షిప్ జరగాల్సి ఉండగా.. ఈ మేరకు తమిళనాడు ప్రభుత్వం తరపున బిడ్ దాఖలైనట్టు ఫిడే సీఈవో ఎమిల్ సుటొవ్‌స్కి బుధవారం తెలిపారు. ప్రస్తుతానికి భారత్ మాత్రమే బిడ్ వేయగా సింగపూర్ సైతం పోటీలో ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ బిడ్ భారత్‌కే దక్కితే గుకేశ్.. చెన్నైలోనే డిఫెండింగ్ చాంపియన్ డింగ్ లిరెన్ (చైనా)తో తలపడాల్సి ఉంటుంది. ఈ టోర్నీ ఖర్చు రూ. 71 కోట్లు ఉండొచ్చని అంచనా. విజేతకు 2.5 మిలియన్ల అమెరికన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 20 కోట్లు) ప్రైజ్ మనీ అందనుంది.

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481,
Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: **Thigulla Krishna Murthy.** Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.